ప్రకాశం జిల్లా	తేది:15.08.2022

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

జిల్లా ప్రజలకు స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీమతి మలిక గర్గ్ ఐపీఎస్ గారు.

76వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ గారు జాతీయ జెండాను ఎగురవేసి  ప్రజలకు మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసినారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు కార్యాలయంలో పనిచేస్తున్న వివిధ విభాగాలు మరియు జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది ఎస్బి, డిసిఆర్బి, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్, డిపిఓ మరియు ఇతర విభాగాల సిబ్బంది పాల్గొని జెండా వందనం చేసినారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల త్యాగఫలితమే ఈ స్వాతంత్ర్య మని, వారి త్యాగఫలాన్ని మన భారతీయులందరు ఇప్పుడు ఆనందంగా అనుభవిస్తున్నామని, స్వాతంత్ర సమరయోధులను గుర్తుచేసుకుంటూ వారిని స్ఫూర్తిగా తీసుకొని ఎల్లవేళలా దేశ సేవకు, ప్రజ సేవకు సంసిద్ధులై ఉండాలని సిబ్బందికి తెలియచేసినారు. అనంతరం జిల్లా ఎస్పీ గారు  అందరికి మిఠాయిలను పంచి పెట్టినారు.

ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వర రావు, ASP క్రైమ్ శ్రీధర్ రావు, SEB ASP యన్.సూర్య చంద్ర రావు, AR ASP అశోక్ బాబు, DSB DSP బి.మరియాదాసు గారు, AR DSP K.రాఘువేంద్ర రావు, ICCR ఇన్స్పెక్టర్ K.V.రాఘువేంద్ర గారు, DCRB ఇన్స్పెక్టర్ N.శ్రీకాంత్ బాబు, శ్రీమతి ఏవో యం. సులోచన గారు, CI లు, RIలు, SI లు జిల్లా పోలీసు కార్యాలయంలో పనిచేస్తున్న సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు.













